తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

శుక్రవారం
26 సెప్టెంబర్ 2025

పేజీలు : 08

Follow :

# పది రోజులైనా చర్యలేవీ?

- కేజీబీవీ అక్రమ బియ్యం ఘటన
- అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శల వెల్లువ



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో చోటుచేసుకున్న బియ్యం అక్రమ రవాణా ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతోంది. విద్యార్థుల వసతిగృహాల కోసం ప్రభుత్వం పంపిన బియ్యాన్ని రహస్యంగా తరలిస్తుండగా పట్టుబడిన ఈ సంఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల వాంగ్మూలాలు ఆధారాలు బహిర్గతమైనప్పటికీ సంబంధిత స్పెషల్ ఆఫీసర్(ఎస్.ఓ)పై ఎటువంటి గట్టి చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు గురవుతోంది. అంతేకాకుండా ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చేందుకు కేజీబీవీ జిసిడిఓ తప్పుడు నివేదికలు సమర్పించినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మిగతా 7లో..



## స్పెషల్ ఆఫీసర్ ను తక్షణ సస్పెన్షన్ చేయాలి

### ఎన్ టీవీఎస్ జిల్లా అధ్యక్షులు డిఎస్ వీరేష్ నాయక్ డిమాండ్..

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ విద్యార్థులకు పెట్టాల్సిన బియ్యాన్ని అక్రమ దొడ్డి దారిన సరపర చేస్తూ పట్టుబడిన ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తున్నాయని అవినీతి అక్రమాలకు పాల్పడ్డ స్పెషల్ ఆఫీసర్ ను కాపాడేందుకు తప్పుడు నివేదికలు సమర్పించిన కేజీబీవీ జిసిడిఓ పై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు నిష్పాక్షికంగా విచారణ జరిపి అక్రమ బియ్యం అమ్మకం ఘటన స్పష్టంగా బయటపడినా జిల్లా యంత్రాంగం మౌనం వహించడం అనుమానాస్పదంగా ఉందని ఎన్ టీవీఎస్ జిల్లా అధ్యక్షులు డిఎస్ వీరేష్ నాయక్ అన్నారు. ఇప్పటికైనా అక్రమ బియ్యం ఘటనపై జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని స్పెషల్ ఆఫీసర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలను కలుపుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.




## కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25(జనంసాక్షి):** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, జిల్లా శిక్షణ నోడల్ అధికారి ఆధ్వర్యంలో గురువారం వరంగల్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పని చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించిన వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని,ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మిగతా 7లో..



## వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 25(జనంసాక్షి):** జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామం గాంధారిఖిల్లా సమీపంలోని చెరువుకు గండి పడినందున మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, నీటిపారుదల శాఖ డి.ఈ. శారద లతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువుకు పడిన గండి కారణంగా పోతున్న నీటి వలన ఎలాంటి ప్రమాదాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతికి విరిగిన సదర్మాట్ గేట్లు...

- ఎగువ నుండి 5 లక్షల క్యూసెక్కుల నీరు



**ఖానాపూర్ టౌన్, సెప్టెంబర్ 25(జనం సాక్షి ):** ఖానాపూర్ మండలంలోని మేడమ్ పల్లి అడవుల్లో ఉన్న సదర్మాట్ ఆనకట్ట రెండు గేట్లు దెబ్బతిన్నాయి. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎస్సారెస్పీ నుండి గోదావరి నదిలోకి వరద నీటిని భారీగా వదులుతున్నారు. ఈ నేపథ్యంలో సదర్మాట్ కు నిరంతరం వరద తాకిడి పెరుగుతోంది. ప్రస్తుతం ఐదు లక్షల క్యూసెక్కుల నీరు గోదావరి నదిలోకి వస్తున్న నేపథ్యంలో సదర్మాట్ వద్ద ఆనకట్టకుండా ఐదు గేట్ల నుండి రెండు గేట్లు ధ్వంసం అయ్యాయి. ఒక గేటు పూర్తిగా విరిగిపోగా మరో గేటు వంగిపోయినట్లు ఆనకట్ట అధికారులు చెబుతున్నారు. గేట్లు విరిగిపోయి కెనాల్ లోకి నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో మూడు చోట్ల ఏడు కెనాల్ ఎస్కేప్ గేట్లను సైతం ఎత్తి నీటిని గోదావరిలోకి వదులుతున్నట్లు చెబుతున్నారు. వరద ఉధృతి తగ్గితే గాని గేట్లకు మరమ్మతులు చేసే పరిస్థితి లేదని అధికారులు చెబుతున్నారు. కాగా ముందస్తుగానే అధికారులు స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సదర్మాట్ గేట్లు విరిగిపోయి నీటి ఉధృతి పెరుగుతున్న క్రమంలో కెనాల్కు సైతం గండి పడే ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలు పరిష్కరించడంలో విఫలం

- ఏఐకేఎఫ్ కిసాన్ ఫెడరేషన్




**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** ములుగు జిల్లా కలెక్టర్ కి ఏఐకేఎఫ్ అఖిల భారత రైతు సమాఖ్య ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించినది. ఈ సందర్భంగా అఖిల భారత ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ 2025 వ్యవసాయ సీజన్లో గడిచిన మూడు మాసాలు ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందారని అన్నారు. ఈ సీజన్లో వ్యవసాయ ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్ల రైతాంగం ఎరువులు రుణాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంట పెట్టుబడికి రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తెచ్చి పెట్టుబడి పెట్టినప్పటికీ యూరియా సరిగ్గా అందక అధిక వర్షాలతో పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం పడుతున్నది అని అన్నారు. ముఖ్యంగా ములుగు జిల్లాలు మొక్కజొన్న, ప్రతి, వరి అధికంగా సాగు చేసినారు. ముందుచూపు లేకుండా ప్రణాళిక ప్రణాళిక బద్ధంగా ఎరువులు విత్తనాలు రుణాలు రైతులకు అందించడంలో విఫలం చెందిన ప్రభుత్వాలు అని అన్నారు. ఈ క్రమంలో అష్ట కష్టాలు పడి రైతులు కొద్ది గొప్ప పత్తి దిగుబడి వచ్చే దశలో కేంద్రం ప్రభుత్వం సుంకాలు తీసేయడం మూలంగా విదేశీ పత్తి దేశంలోకి పెద్ద ఎత్తున వస్త్ర పరిశ్రమలు దిగుమతి చేసుకుని దేశీయ రైతులకు గిట్టుబాటు ధర అందక తీవ్రంగా మిగతా 7లో..

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**శాయంపేట ,సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు తదనంతరం దీన్ దయాల్ ఉపాధ్యాయ ని స్మరించుకుంటూ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ.. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవిత సారాన్ని గుర్తు చేశారు.పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జనసంఘ స్థాపకులలో ఒకరు, ఆయన జీవితం ఏకత్వం, మానవతా భావన, అంత్యోదయ సిద్ధాంతాల స్పష్టమైన ప్రతీక అన్నారు. విద్యార్థులు, యువత మరియు ప్రజల జీవితాలను మార్గదర్శకంగా మార్చిన ఆయన సిద్ధాంతాలు, సూత్రాలు ప్రస్తుత సమాజానికి స్ఫూర్తి ఇస్తాయని అన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆలోచనలు, సమాజంలోని అసమానతల నివారణకు మార్గం, అందరికీ సమాన అవకాశాలు ఇవ్వడం వంటి విలువలను ప్రతిబింబిస్తాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, యువర్ మోర్చా జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీకాంత్ మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, భూత్ అధ్యక్షులు బాసాని నవీన్ గొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## లకాత్యాయని రూపంలో అమ్మవారి దర్శనం



**కాళేశ్వరం , సెప్టెంబర్ 26,(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో నవరాత్రులలో భాగం గా నాలుగవ రోజు శ్రీ శుభానంద దేవి అమ్మవారు కాత్యాయని దేవి అలంక రణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 6 -00 గంటల నుండి 8-00 గంటల వరకు గణపతి లలితార్చన, ఉదయం 9-00 గంటల నుండి 11-00 వరకు గణపతి నవగ్రహ రుద్ర పంచసూక్త హెూమములు, 11-00 గంటల నుండి 12 -00 గంటల వరకు రాజ్యశ్యామలార్చన మరియు సాయంత్రం 4-00 గంటల నుండి మూలమంత్ర చండీ హెూమం, రాత్రి 7-00 గంటలకు లలితార్చన, చండి అర్చన రాత్రి 7:30 వరకు భజన కార్యక్రమాలు అనంతరం తీర్థప్రసాద వితరణ చేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 25, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో గురువారం దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ పట్టణాధ్యక్షురాలు దార కళ్యాణి దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ జన సంఘ మొదలై జనతా పార్టీగా రూపుదిద్దుకుంది. ఇప్పుడు ఈ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ పరిపాలనలో అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల, పట్టణ కోశాధికారి సంతోష్ అగర్వాల్, ఎర్రోజు శ్రీనివాస్, తోటపల్లి ఓం సాయి, గౌస్ షేక్ బాబా, గర్రెపల్లి రాకేష్, మధు, శీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోవర్ధనగిరి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ వివాదం

- ఖబర్దార్ అంబేద్కర్ వ్యతిరేకుల్లారా
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అంశంపై వివాదం రగులుతోంది.ఐదు సంవత్సరాల క్రితం స్థానిక ప్రజాప్రతినిధులు భూమి పూజ చేసిన గద్దెను కావాలనే కూల్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఆరోపించారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడాలి వద్ద గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డుకోవడం అత్యంత దారుణమని అలాంటి చర్యలు అంబేద్కర్ వ్యతిరేకుల మానసిక దృక్పథాన్ని బయటపెడుతున్నాయని తీవ్రస్థాయిలో విమర్శించారు. బాధ్యులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డా. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే దేశంలో ప్రజాస్వామ్యం బలపడిందని అన్ని వర్గాలకూ మతాలకూ కులాలకూ సమాన హక్కులు లభించాయని గుర్తు చేశారు.అలాంటి మహానుభావుని విగ్రహాన్ని ప్రతిష్టించడాన్ని అడ్డుకోవడం సామాజిక న్యాయానికి విరుద్ధమని అన్నారు. స్థానిక ప్రజలంతా ఒక్కటై అదే గద్దెపై అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ ,తొందూరి ఎల్లయ్య,సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్, పాల్గొన్నారు.

# వర్షం సైతం లెక్కచేయని కొప్పూర్ పంచాయతీ సిబ్బంది సేవలు ఆదర్శం

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గురువారం కొప్పూరు గ్రామంలో వర్షం కారణంగా గ్రామ వీధుల్లో నీరు నిల్వవడంతో పాటు చెత్త కూడా రోడ్లపై పేరుకుపోయింది.వర్షం సైతం లెక్క చేయకుండా పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది కష్టపడి సేవలు అందించడం గ్రామ ప్రజల్లో విశేషంగా ప్రశంసలు పొందుతోంది. గ్రామంలోని ప్రధాన వీధులు,సెంటర్లు అంతర్గ్రామపు రోడ్లపై వరుణుడు కురిపించిన వర్షం కారణంగా చెత్త, డ్రైనేజీ నీరు చేరి మురికిగా మారాయి. అయితే గ్రామపంచాయతీ సిబ్బంది ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అహర్నిశలు కృషి చేసి చెత్తను తొలగిస్తూ రోడ్లను శుభ్రపరుస్తున్నారు. వర్షం పడిన తమ కర్తవ్యాన్ని విస్మరించకుండా పనిచేస్తున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చెత్త,మురుగును తొలగిస్తున్నారు.వర్షం వల్ల తడిసి ముద్దవుతున్నా తమ ఆరోగ్యాన్ని పక్కనబెట్టి గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు నిజమైన సేవాధర్మాన్ని చూపారు. వారి ఈ కృషి లేకపోతే గ్రామంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు.ఈ క్రమంలోనే గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పారిశుద్ధ్య కార్మికుల తపనను అభినందించారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ వర్షం కారణంగా ఇంత చెత్త మురికి చేరినా వెంటనే స్పందించి శుభ్రం చేసిన గ్రామ



పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఇలాంటివారే అసలైన మానవ సేవకులు అని తెలిపారు. గ్రామస్థాయి సమస్యలను అడ్డుకోకుండా శుభ్రతను కాపాడుతున్న పారిశుద్ధ్య సిబ్బందికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని ప్రజలు కోరుతున్నారు.నిజంగా గ్రామానికి ఆదర్శమని వీరిని ప్రత్యేకంగా గుర్తించి అధికారులు సత్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు



**ఆత్మకూర్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జనసంఘ వ్యవస్థాపకులలో ఒకరిగా భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాన్ని ఏకాత్మత మానవతా వాదం ప్రవచించిన ప్రపంచానికి తెలిసిన వ్యక్తి దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు. సమాజంలో అసమానతలు రూపుమాపడానికి అంత్యోదయ అనే ఆయుధాన్ని ప్రవచించిన నవభారత రూపశిల్పి అని కొనియాడారు. అంత్యోదయ అనగా చిట్ట చివరి పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం ఈ అంత్యోదయ విధానాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుంది. సాధారణ జీవితం గొప్పగా ఆలోచించడం అనేదానికి ప్రత్యక్షంగా జీవించిన మానవతా మూర్తి దీన్ దయాల్ ఉపాధ్యాయ అని ఆ మహనీయుని జయంతిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, కిసాన్ మోర్చా నియోజకవర్గ కోకన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పీసాల సాంబయ్య, బూత్ అధ్యక్షులు బూర దశరథం, కుక్కల కుమారస్వామి, బయ్య శ్రీనివాస్, భయ్యా బిక్షపతి, కుక్కల రమేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ పట్టాలు ఇవ్వాలని

## తహసిల్దార్ కు వినతి



**ఖానాపూర్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** గత మూడు సంవత్సరాల కాలంగా డబల్ బెడ్ రూమ్‌లలో నివాసం ఉంటు న్న అర్హులైన నిరుపేదలకు పక్కా పట్టా పత్రాలు ఇవ్వాలని కోరుతూ తాహసిల్దార్ సుజాత రెడ్డికి వినతిపత్రం సమర్పిం చారు. గురువారం తెలంగాణ తల్లి చౌరస్తా నుండి ర్యాలీగా వచ్చిన లబ్ధిదారు లు తాహసిల్ కార్యాలయంలో తాహసిల్దార్ వినతిపత్రం సమర్పించి న సంద ర్భంగా నందిరామయ్య మాట్లాడారు. అష్ట కష్టాలు అనుభవిస్తూ గత మూడు సంవత్సరాలుగా నిరుపేద లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ లలో నివాసం ఉంటున్నారని వాపోయారు. కనీసం మౌలిక సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు పక్క పట్టా పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్లాక్ నెంబర్లు, ఇంటి నెంబర్లు కేటాయించారు తప్ప పక్కా అర్హత పత్రాలను ఇప్పటి వరకు అందజేయలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ల పట్టాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి

**ఖానాపూర్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తాలో బిజెపి శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని 11 వ వార్డు పరిధిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మహేందర్, నాయకులు అనిల్ రావు, రవీందర్ రెడ్డి, స్వామి, భూమన్న, శ్రీనివాస్, రమేష్, పవన్, పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ కు బిజెపి నివాళి



**పరకాల, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి సందర్భంగా గురువారం రోజున బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుడాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ హాజరై దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్ర మంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, బిజెపి నాయకులు దగ్గు విజేందర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, కుక్కల విజయ్ కుమార్, మిడిదొడ్డి నరేష్, బాసాని సోమరాజు, ఆకుల రాంబాబు, ముత్యాల దేవేందర్,ఆకుల శ్రీధర్, గాజుల రంజిత్ ఆకుల రాజేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గామాత సన్నిధిలో వైభవంగా "చండీహోమం"



**పాలకుర్తి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** పాలకుర్తి మండల కేంద్రంలోని శాంతినగర్ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గా మాత మండపంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా (నాలుగవ రోజు) గురువారం అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో మహా చండీ హోమం ను వేద మంత్రోచ్చరణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ చండీ హోమంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, నైవేద్యాలు సమర్పించి. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు "ఖాత్యాయని" రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ నిర్వాహకులు బండి యాకన్న, బండి కిరణ్, బొద్దున సందీప్, పెనుగొండ సోమేశ్వర్, చిట్యాల మధు, చిట్యాల రాకేష్, పెండ్లి శోభన్ బాబు. పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో బతుకమ్మ ఆట పాట

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్,సేవా అధ్యక్షురాలు ఉమారాణి పాల్గొనగా గురవారం బతుకమ్మ ఆట-పాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో తొమ్మిది రోజుల పాటు జరుపుకునే పండుగలో ఆడపిల్లలు,మహిళలు పూలతొ బతుకమ్మను అలంకరించి పాటలు పాడుతూ,ఆడుతూ ఆనందోత్సాహాలతో ఉత్సాహంగా బతుకమ్మ పండుగను చేసుకుంటారని, బతుకమ్మ సమయంలో పాడే పాటలు తెలంగాణ జానపద సాహిత్యానికి,సంప్రదాయాలకు అద్దం పడతాయని, తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను పూజించి చివరిరోజు సద్దుల బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేయడం సంప్రదాయమని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో వేడుకలలో పాల్గొనడం అభినందించదగిన విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం సత్యనారా యణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కే వెంకటేశ్వర్ రెడ్డి,డీజీఎంలు అనిల్ కుమార్,నాగలక్ష్మి,ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి,పిఒ కాంతారా వు,లా అధికారి ప్రబంధిత,ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్,అకౌంట్స్ అధికారి పద్మ,జిఎం కార్యాలయ పిట్ కార్యదర్శి సందీప్,జిఎం కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.



## మహా చండీయాగం నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం, సెప్టెంబర్ 25, (జనంసాక్షి):** లోక కళ్యాణార్థం, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కాంక్షిస్తూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మహా చండీయాగం నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం తన స్వగ్రామమైన ధన్వాడలో గల దత్తాత్రేయ స్వామి వారి మందిరంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భవాని మాతా అమ్మవారి విగ్రహం వద్ద గణపతి హోమం, నవగ్రహ హోమం, మహా చండీయాగం నిర్వహించారు. లోకమాత దుర్గాదేవి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా అన్నారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులకు పాడిపంటలు అధిక దిగుబడులు రావాలని కోరినట్లు ఆయన తెలిపారు. దుర్గ భవాని దీక్ష మాల ధారణ చేసిన భక్తులతో, గ్రామ ప్రజలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మంత్రి శ్రీధర్ బాబుకు ఆశీర్వచనాలు అందజేశారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి



**బచ్చన్నపేట సెప్టెంబరు 25 (జనంసాక్షి):** సరైన టైంలో రక్తం లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కరుణాకర్ రాజు. సిఎస్‌సి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం బచ్చన్నపేట హాస్పిటల్ లో రక్తదానం శిబిరం నిర్వహించారు ఇందులో 30 మంది రక్తదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సృజన హెల్త్ సూపర్వైజర్ జిలాని ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు డాక్టర్లు ఝాన్సీ రెడ్డి డాక్టర్ రమ్య డాక్టర్ మమత ఎంఎల్‌హెచ్ పి మమత ఫార్మాసిటీ శ్రీనివాస్ శానిటేషన్ సూపర్వైజర్ లలిత పాల్గొన్నారు.

## దుర్గామాతకు ఘనంగా పూజలు

- నవదుర్గ వైభవంలో మహాలక్ష్మి అవతారం



**గణపురం, 25 మేజర్ (జనంసాక్షి):** మండలం లోని ధర్మారావుపేట శ్రీ ఉమా మహేశ్వర ఆలయం లొ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు గురువారం నవ దుర్గా మహాలక్ష్మి రూపంలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు లంక కిషన్ శర్మ పూజలో పాల్గొన్న దంపతులతో శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజ అభిషేకాలు నిర్వహించినట్లు నిర్వాహకులు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

## యాజమాన్యంతో చర్చలు సఫలం కార్మికులకు మెరుగైన బోనస్




**కాసిపేట సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** కార్మికులకు గతంలో కంటే మెరుగైన బోనస్ అందేలా చేశామని ఓరియంట్ అదానీ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు అన్నారు. మండలంలోని దేవాపూర్ ఓరియంట్ అదానీ సిమెంట్ కంపెనీ కార్యాలయంలో గురువారం కార్మికులకు అందించే బోనస్ పై మేనేజ్‌మెంట్ తో యూనియన్ అధ్యక్షుడు సత్యపాల్ రావు, యూనియన్ సభ్యుల సమక్షంలో బోనస్ సమావేశాన్ని నిర్వహించారు. రెండు సంవత్సరాలు కార్మికులకు బోనస్ పెంచినందున మొదటి ఏడాదికి పాత బోనస్ 35,500 ఉండగా రూ. 4,000 పెంచి, 39,500 చెల్లించేందుకు నిర్ణయించారు. రెండవ సంవత్సరం కు గాను 2,000 పెంచి 41,500 చెల్లించేలా ఒప్పందం కుదిరింది. కాంట్రాక్టు కార్మికులకు ఒక వేయి రూపాయలు పెంచి 17800 చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. కార్మికుల సంక్షేమానికి నిత్యం కృషి చేస్తున్నామని చెప్పారు. కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఎలుగుబంట్ల దాడిలో ఇద్దరికి గాయాలు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 25, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మైలారం దుబ్బ పల్లికి చెందిన అర్ష మారయ్య, గావిడి మల్లేష్ లకు ఎలు గుబంట్ల దాడిలో తీవ్ర గాయాలు అయ్యా యి. దుబ్బపల్లికి చెందిన అర్ష మారయ్య, గావిడి మల్లేష్ బుధవారం ఉదయం పత్తి చేనుకు వెళ్లగా మూడు ఎలుగుబంట్లు ఆకస్మికంగా దాడి చేశాయి. గాయపడిన బాధితులు గట్టిగా కేకలు వేయడంతో చుట్టు పక్కల చేన్ల రైతులు రావడంతో ఎలుగుబంట్లు పారి పోయాయి. తీవ్రంగా గాయపడిన మారయ్య, మల్లేష్ లను 108 అంబులెన్సు ద్వారా బెల్లంపల్లి వంద పడకల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. విషయం తెలుసుకున్న గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్ బెల్లం పల్లి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రికి వెళ్లి బాధితు లను పరామర్శిం చారు. బాధిత గిరిజన రైతులు నిరుపేదలని, అటవీ అధికా రులు బాధితులకు పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. గ్రామాల్లో అటవీ జంతువుల సంచారం ఉన్నందున రైతులు జాగ్రత్త వహించాలన్నారు. విషయం తెలుసు కున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఫోన్లో బాధితులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి, ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు

**కాళేశ్వరం , సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి మహాదేవపూర్ మండల కేంద్రంలోని మహాదేవపూర్ బాలుర ఉన్నత పాఠశాల బయాలజీ టీచర్ బి ప్రభాకర్ రెడ్డి మరియు మహాదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాల ఫిజిక్స్ టీచర్ మడక మధు లు గురువారం నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డులు తెలంగాణా ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం చేతుల మీదుగా అందుకున్నారు. విద్యార్థుల్లో ఇన్నోవేటివ్ అంశాల పట్ల ఆసక్తి పెంచుతూ, వినూత్న రీతిలో బోధన చేస్తున్న వీరి సేవలను గుర్తించి హైదరాబాద్ కు చెందిన శారద ఎడ్యుకేషనల్ సొసైటీ వీరిద్దరికి నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డు-2025 ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు పట్నం కమల్ మనోహర్ , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు మారం పవిత్ర, అర్చన పాల్గొన్నారు.ఈ అవార్డు పొందడం ఆనందంగా ఉందని ప్రభాకర్ రెడ్డి ,మధు అన్నారు.వీరిరువురిని మహదేవపూర్ మండల విద్యాధికారి బాల్నే ప్రకాష్ బాబు,బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ మరియు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి లు అభినందించారు.



# డబల్ బెడ్ రూములు సాధించాలంటే పోరాటమే శరణ్యం

- సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు
- సెప్టెంబర్ 27 తొర్రూరు ఆర్డీవో ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి



**తొర్రూరు సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ లు సాధించాలంటే పోరాటమే శరణ్యమని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు అన్నారు. గురువారం తొరూర్ పట్టణ కేంద్రంలో గోపాల గిరి రోడ్డులో నిర్మాణం పూర్తి అయి ఉన్న డబల్ బెడ్ రూమ్ ల లబ్ధిదారుల దగ్గర పార్టీ తొరూర్ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు మాట్లాడుతూ, తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో 284 ఇండ్లు కట్టి పూర్తయి నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ కూడా గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం పంచకపోవడం విచారకరమని వారు అన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ వన్, ఎల్టు లబ్ధిదారులను సర్వే చేయించి, గుర్తించి ఆన్లైన్లో ఎంటర్ చేయ డం జరిగింది.అందులో నుండే లబ్ధిదారులను గుర్తించి లబ్ధిదారులకు కట్టిన టువంటి ఇండ్లను పంచడం పెద్ద సమస్య కాదు. కానీ ముందు ఎల్టు లిస్టు పూర్తి చేసి తర్వాత ఎల్ వన్ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచు తామని ఈమధ్య ప్రజాప్రతినిధులు అధికారులు కొత్త ముచ్చట్లు చెబుతు న్నారు. ఇది సరైన పద్ధతి కాదని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచుతామని ఇచ్చిన హామీ నీటి మూటలుగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు పేదలకు డబుల్ బెడ్ రూమ్ కట్టిన ఇండ్ల ను వెంటనే పంచుతామని ఇచ్చిన హామీని పాలకులు నిలబెట్టు కోవాలని వారి సందర్భంగా గుర్తుకు చేశారు.ప్రజా పాలనలో సర్వే ప్రకారం ఎల్1 లిస్టులో ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారందరికీ పూర్తయినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులం దరిని కలుపుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలకు రంగం సిద్ధమవుతుందని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తొర్రూర్లో కట్టి పూర్తయినటువంటి డబల్ బెడ్ రూమ్లు కోట్ల రూపాయల ప్రజాధనం వృధాగా పోతుందని వారు ఆం దోళన వ్యక్తం చేశారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లను పేదలకు పంచితే లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని వారు ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా పాలకుర్తి శాసన సభ్యురాలు, మండల అధికారులు, ముందుకు వచ్చి డబల్ బెడ్ రూమ్ ల పై లబ్ధిదారులకు స్పష్టమైన హామీని ఇవ్వకుంటే సెప్టెంబర్ 27వ తేదీ శనివారం రోజున తొర్రూర్ లో ఆర్డీవో కార్యాలయం ముందు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులతో సహా వచ్చి ఆర్డీవో కార్యా లయాన్ని ముట్టడి చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్, మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీను, మార్క సాంబయ్య, దొనక దర్గయ్య, తిమ్మిడి రవి, బొల్లం మమత, మల్లయ్య ,సాయిలు, ధర్మ య్య, నాగరాజు, వరలక్ష్మి , అమీనా,పద్మ, నాగమణి, సంధ్య, పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో పోషకాహార వారోత్సవాలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** చిరుధాన్యాలలో అనేకమైన పోషక విలువలు ఉంటాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ అన్నారు.మండలంలోని ఉప్ప రపల్లి గ్రామంలో పోషకాహార వారోత్సవాల సందర్భంగా బతుకమ్మ ఆట పాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆకుకూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు ఎక్కువ తీసుకోవాలని జంక్ ఫుడ్ తీసు కోకుండా ఉండాలని దీనివలన రక్తహీనత రాకుండా నివారించవచ్చన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీం సభ్యులు శివంగి కర్మాకర్, తసి చోపిదన్ లు పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రం పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం తిలక్, అంగన్వాడీ టీచర్లు రజిత, విజయలక్ష్మి, సరోజన, ఆయాలు నీలమ్మ, శారద, కట్టమ్మ, సీసీ బాబు, సీఏలు శ్యామ్, మంజుల, శరత్, మహిళా సంఘాల ప్రతినిధులు, తల్లులు, కిషోర బాలికలు, పాల్గొన్నారు.


## మృతుని కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ చేయూత



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మండలం నంది గామ గ్రామంలో ఇటీవలె మృతి చెందిన నిరుపేద కుటుంబానికి ప్రొఫెసర్ జయ శంకర్ ఫౌండేషన్ చేయూతనిచ్చి, ఆపత్కాలంలో అండగా నిలిచింది. నందిగామకు చెందిన ఆదివాసి నిరుపేద అయిన బొద్దు స్వామి ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మృతి చెందాడు. అతనికి భార్య, ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం అయిన వారి పరిస్థితి తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గురువారం వారి ఇంటికి వెళ్లి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. రూ.4 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి పిల్లల చదువు విషయంలో కూడా అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. నిరుపేద కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ అండగా నిలబడటం పట్ల గ్రామస్థులు ఫౌండేషన్ సభ్యులను అభినందించారు.

## నిర్మల్లో ఘనంగా పండిత్ దీన్ దయాళ్ జయంతి

**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్25 (జనంసాక్షి):** భారతీయ జన సంఘ్ పూర్వ అధ్యక్షు లు అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, వ్యక్తిగత, సామాజిక స్థితిగతులు, అభిప్రాయాలు, జీవన విధానాలున్న అందరికీ గౌరవంగా జీవించే హక్కు ఉందని నమ్మిన గొప్ప సామాజిక – సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త. రాజకీ య నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారని నిర్మల్ బీజేపీ నాయకులు కొనియా డారు.దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మహర్షి పండిట్ దీన దయాల్ జయంతి వేడుకలు

- జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి వెంకన్న, మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు



**గూడూరు,సెప్టెంబర్25(జనంసాక్షి):** గూడూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువా రం మహర్షి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకల సందర్భం గా ఆయనకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి,ఘన నివాళులు అర్పించినారు.ఈసందర్భంగా చెల్పూరి వెంకన్న,రాసమల్ల వెంకటే శ్వర్లు మాట్లాడుతూ ఏకాత్మ మానవతా వాదమును ప్రవహించిన,ఋషి భారతీ య జన సంఘ్ ను ఆదర్శవంతమైన రాజకీయ పార్టీగా రూపొందించిన జాతీ య నాయకులని,నమ్మిన సిద్ధాంతం కోసం,తన సర్వస్వాన్ని త్యాగం చేసిన ఆధునిక దిక్సూచి మహర్షి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగిందని,ఈ కార్యక్రమాన్ని పురస్కరిం చుకొని గూడూరు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

**కడెం సెప్టెంబర్ 25(జనంసాక్షి):** కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కె శివయ్య ఇటీవలే పదోన్నతి పై జిపి ఓగా మామడ మండలం న్యూ సాంగ్వి గ్రామానికి బదిలీ పై వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం రోజున మాసాయిపేట్ గ్రామంలో గల గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద రేషన్ షాప్ డీలర్ల సంఘం కడెం మండల అధ్యక్షుడు కె రాజేశ్వర్ గ్రామ మాజీ విడిసి అధ్యక్షుడు హైమద్ , వీడిసి అధ్యక్షుడు రత్నాల రాజేష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శివయ్యకి పూలమాలలతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు, గ్రామ పెద్ద మనుషులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 25(జనంసాక్షి):** .స్థానిక సూపర్బజార్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 102వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ అంత్యోదయ సిద్ధాంతం, ఏకాత్మ మానవతావాద మార్గంను అనుసరించాలన్న సంకల్పం వ్యక్తమైంది. భారతీయ జనసం ఘ్ స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారని, వారిని క్రూరంగా హత్య చేసిన ఘటనను గుర్తుచేసుకున్నారు. వారి జ్ఞాపకార్థం రైల్వేస్టేష న్కి ఆయన పేరు పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఉటం కించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్సింగ్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు అర్కుల పోశం, సీనియర్ నాయకులు బంగారి వేణు, ప్రధాన కార్యదర్శి కళాధర్ రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

## వరద ఉధృతికి దెబ్బతిన్న సదర్మాట్ గేట్లు

**ఖానాపూర్ రూరల్ 25 సెప్టెంబర్ (జనంసాక్షి):** ఖానాపూర్ మండలం లోని మేడమ్ పల్లిలో ఉన్న సదర్మాట్ ఆనకట్ట రెండు గేట్లు దెబ్బతి న్నాయి. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎస్సారెస్పీ నుండి గోదావరి నదిలోకి వరద నీటిని భారీగా వదులుతున్నారు. ఈ నేపథ్యం లో సదర్మాట్ కు నిరంతరం వరద తాకిడి పెరుగుతుండటం తో ప్రస్తు తం ఐదు లక్షల క్యూసెక్కుల నీరు గోదావరి నదిలోకి వస్తున్నాయి సద ర్మాట్ వద్ద ఆనకట్ట వద్ద ఐదు గేట్ల ఉండగా రెండు గేట్లు ధ్వంసం అ య్యాయి. ఒక గేటు పూర్తిగా విరిగిపోగా మరో గేటు వంగిపోయి నట్లు ఆనకట్ట అధికారులు చెబుతున్నారు. గేట్లు విరిగిపోయి కెనాల్ లోకి నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో మూడు చోట్ల ఏడు కెనాల్ ఎస్కే ప్ గేట్లను సైతం ఎత్తి నీటిని గోదావరిలోకి వదులుతున్నట్లు చెబు తున్నారు. వరద ఉధృతి తగ్గితే గాని గేట్లకు మరమ్మతులు చేసే పరిస్థితి లేదని అధికారులు అన్నారు. కాగా ముందస్తుగానే అధికారులు స్పంది ంచి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని స్థానికులు అభిప్రా యపడ్డారు. సదర్మాట్ గేట్లు విరిగిపోయి ఉధృతి పెరుగుతున్న క్రమంలో కెనాల్కు సైతం ప్రమాదం పొంచిఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్




**బచ్చన్నపేట సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయితున్నాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ సందర్భంగా సినియర్ నాయకులు ఎడబోయిన రవీందర్ రెడ్డి జండా అకిష్కరించారు. మండల మహాసభ బెల్లం కొండ వెంకటేష్ అధ్యక్షతన జరిగిందీ ఈ సందర్భంగా వ్యవసాయ రంగం సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై సెమినార్ లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడుతూ.. వానాకాలం సీజన్ లో రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు పూర్తిగా వెనకబడ్డారని అన్నారు. రైతులు ప్రవేటులో అధిక వడ్డీకి అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సి వస్తుందని అన్నారు. వానాకాలం సీజన్లో బ్యాంకుల ద్వారా రూ. 54,480 కోట్ల పంట రుణాలు పంపిణీ చేస్తామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రకటించిందని, కానీ రూ. 44,438 కోట్లు రుణాలను మాత్రమే రైతులకు అందజేశారని అన్నారు. రుణమాఫీ పథకం వర్తించని రైతులకు మాత్రమే పంట రుణాలు అందజేసి, రుణమాఫీ పొందని రైతులకు మంజూరు చేయలేదని అన్నారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారని రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోవడం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆగస్టు 25, 28 తేదీలలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో 2.50 లక్షల ఎకరాల్లో పంట నష్టాలను ప్రభుత్వం అంచనా వేసి పరిహారం చెల్లించకపోవడం విడ్డూరమని అన్నారు. ధరణిలోని లోపాలను ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తునప్పటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, కాలయాపనను నివారించి భూభారతి చట్టంలో సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం రైతాంగానికి ఉపయోగ పడే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందించాలని అన్నారు. క్వింటాల్ పత్తికి రూ.475, వరికి రూ.500, కందులుకు రూ.400, సోయాకు రూ.450, జొన్నలుకు రూ.400, మొక్కజొన్న రూ.330 బోనస్ ఇస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటనను అమలు చేయాలని కోరారు కౌలు రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని కేంద్రం ఆయిల్ పామ్ పై దిగుమతి సుంకాలను 27.5 నుంచి 16.5 శాతానికి తగ్గించిందని అన్నారు. 2018 మార్చిలో దిగుమతి సుంకాలు దాదాపు 44శాతం ఉండడంతో దేశీయ రైతులకు గిట్టుబాటు ధరలు లభించాయని, ఇప్పుడు సుంకాలు తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని దిగుమతి సుంకాలను మళ్ళీ 44 శాతానికి పెంచాలని కోరారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం రాష్ట్రాల హక్కుగా ఇచ్చిన సహకారాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుంటుందని అన్నారు. ఎఫ్పీఓ ద్వారా మొత్తం రైతాంగాన్ని కంపెనీలకు, బడా వ్యాపారులకు అప్పగించే విధంగా సహకార విధానాన్ని రూపొందించారని అన్నారు. సహకార రంగాన్ని కాపాడుకొని రైతుల ప్రయోజనాలు కాపాడుకునే విధంగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు కేంద్ర ప్రభుత్వ విధానాల వలన భవిష్యత్తులో ఉండవని, వ్యాపారులకే రైతులు పత్తిని అమ్మాలలని, కనీస మద్దతు ధర కంటే వ్యాపారులు తక్కువ ధర చెల్లిస్తే ఆ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూడ్చుడానికి ఎంఎస్పీలో గరిష్టంగా 15 శాతాన్ని కేంద్రం చెల్లిస్తుందని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నుండి తప్పుకుంటుందని అన్నారు. పత్తి ధరల వ్యత్యాస చెల్లింపుల పథకం (పీడీపీఎస్) రైతులకు నష్టదాయకమని అన్నారు. పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాలను రద్దు చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశీయ మార్కెట్లో పత్తి ధర పతనం అవుతుందని అన్నారు. రైతులు మరిన్ని కష్టాలు, అప్పుల పాలవుతారని తెలిపారు. సి2ం50 శాతం కన్నా రూ.2,365 తక్కువగా కనీస మద్దతు ధర రూ.7,710 ఉందని అన్నారు. రైతుల ఆత్మహత్యల్లో పత్తి రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. రైతులు పండించిన పత్తి గిట్టుబాటు ధర లేక అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. ఆత్మహత్యలు చేసుకోవడం నిత్యం చూస్తున్నామని అన్నారు.దిగుమతి సుంకం ఎత్తివేస్తూ కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ప్రమాదకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి సోమయ్య, భూక్యా చందు నాయక్, మండల నాయకులు రావుల రవీందర్ రెడ్డి, పొన్నాల రాజవ్వ, కొత్తపల్లి బాలనర్సయ్య బోడపట్ల బాలరాజు,మిల్లపురం ఎల్లయ్య, ముచ్చన్నపల్లి కుమార్ నడిగొట్టు నర్సింహులు ఉప్పల గాలయ్య గుడికందుల కనకయ్య చొక్కం సులోచన బాదెంగుల బాలరాములు గజ్వెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకునేలా తీజ్ ఉత్సవాలు ఉన్నాయి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సంస్కృతి, సంప్రదాయాలు ఆకట్టుకు నేలా తీజ్ ఉత్సవాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుందూరుపల్లి గ్రామంలో గురువారం లంబాడీ సోదర, సోదరీమణులు, బంధు మిత్రులతో కలిసి ఎంతో జరుపుకుంటున్న తీజ్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ పండుగకి ముందే ప్రతి గిరిజన తండాలో, ప్రతి గ్రామంలో ఎంతో భక్తి శ్రద్దలతో ఈ తీజ్ పండుగ జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఇలాంటి సంప్రదాయ పండుగలు భావి తరాలకు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, నాయకులు సెగ్గం సిద్ధు, లంబాడ కుల పెద్దలు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు రాజవరం విద్యార్థి



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** ఈ నెల 14 న చాగల్లు గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని జె అక్షిత మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఏంపికైనట్లు జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,రాష్ట్రసంయుక్త కార్యదర్శి తోటకూరి గట్టయ్య,అధ్యక్షుడు వై కుమార్ గౌడ్,పీఈటి అన్నెపు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ ఏంపికైన క్రీడాకారులు ఈ నెల 26,27,28 తేదీలలో నిజామాబాద్ జిల్లా ముప్కాల్ లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి కి ఏంపికైన అక్షిత ను రాజవరం ప్రధానోపాధ్యాయుడు, చిల్పూర్ ఎంఈఓ గోవర్ధన్, ఎఫ్ఎసి శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీదేవి, కిషన్, కుమార్,పద్మదేవి, సోమేశ్వర్,స్వర్ణలత,నిర్మల అభినందించారు.

## మల్లంపల్లి ఎర్రమట్టిలో మెరిసిన ఆణిముత్యం

- గ్రూప్ 1 క్యాడర్‌లో ఎంపికైన మౌనిక



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 25(జనంసాక్షి):** టీజీపీఎస్సీ బోర్డ్ ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో మల్లంపల్లి కి చెందిన అల్లెపు సమ్మయ్య సరోజన ల కూతురు అల్లెపు మౌనిక డిఎస్పీ గా ఎంపికయ్యారు. బలహీన వర్గం పేద కుటుంబం నుండి మౌనిక గ్రూప్ వన్ స్థాయి ఉద్యోగాన్ని సాధించినందుకు మల్లంపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం మల్లంపల్లి ప్రజా సంఘాల నాయకులు మౌనిక ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌనిక కృషి ఆదర్శనీయం, అభినందనీయం అన్నారు. నేటి యువతకు ఆదర్శనీయంగా మౌనిక నిలిచిందని, జీవితంలో చదువును మించిన ఆయుధం లేదని, పేద కుటుంబంలో పుట్టి అకుంఠిత దీక్షతో మౌనిక అత్యున్నత స్థానాన్ని సాధించడం గొప్ప విషయం అన్నారు. పేద కుటుంబమైనప్పటికీ కూతుర్ని చదివించడానికి ఎనలేని కృషి చేసి ప్రోత్సహించిన తల్లిదండ్రులు కల నెరవేరిందన్నారు. గురువులకు మరియు జేడీ మల్లంపల్లి మండలానికి ములుగు జిల్లా కు పేరు తేవడం మల్లంపల్లి ప్రజలకూ గర్వంగా ఉందన్నారు. గ్రామం లో ఉన్న యువతీ, యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గోల్కొండ రాజు, చిదర సంతోష్, మొగ్రి రాజు యాదవ్, పొనుగంటి రవి, కానుగంటి సతీష్, కుక్కల సంపత్, ఎస్ ఆర్ రాజు, ఎడ్ల అనీల్ రెడ్డీ, పాల్గొన్నారు.

## నూతన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం

**తొర్రూరు , సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** గురువారం రోజున బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ వేముల అశోక్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు శాలవతో సత్కరించి , భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** భూసమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ అధికారులను ఆదేశించారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణకేంద్రంలోని శివుని పెల్లిలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ భూసమస్యల దరఖాస్తుల పై క్షేత్రస్థాయిలో పర్యటించారు. శివునిపల్లిలో ఆకస్మికంగా సందర్శించి సాదా బైనామా , భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, అసైన్డ్ భూముల 22-ఏ ను పరిశీ లించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంను సందర్శించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదా బైనామ కొరకు నోటీస్ లు ఇచ్చారా, సమస్యల పరిష్కారం కొరకు తీసుకుం టున్న చర్యలను సంబంధించిన వివరాలను ఆడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన పరిష్కరించా లన్నారు. భూములను తప్పని సరిగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన తర్వాతనే నిర్ణయాలు తీసుకోవాలని, తదనంతరం సాదా బైనామ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్డీఓ డిఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సతీష్, శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు .గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆత్మకూరు, దామెర, నడి కూడా, పరకాల టౌన్ మండలాలకు చెందిన అర్హులైన 70 మంది లబ్ధిదారులకు 20 లక్షల 50వేల రూపాయల చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేసామన్నారు.అలాగే 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూ గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, డైట్ చార్జీల పెంపు, సన్న బియ్యం పంపిణీ,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నమన్నారు.

## మహాలక్ష్మి అవతారములో భక్తులకు దర్శనం



**మహదేవపూర్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** దేవినవరాత్రోత్సవాల భాగంగా మండలకేంద్రం దుబ్బగూడెంలో మండపంవద్ద గుడాలఅరుణ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు నాలుగోజైన గురువారం అమ్మ వారు.మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. అర్చకులు శ్రీరామ్ మూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులకు అన్నదానవితరణ కార్యక్రమంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేటు వైద్యులు నిబంధనలు పాటించాలి

- డిఎం హెచ్ ఓ రవి రాథోడ్



**తొర్రూరు, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని సాయి అమృత హాస్పిటల్ ను గురువారం జిల్లా వైద్యాధికారి తనిఖీ చేశారు. హాస్పిటల్ లోని వివిధ విభాగాలు, అవుట్ పేషెంట్ విభాగం, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, రికార్డులు పరిశీలించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో బోర్డులపై చికిత్స ధరల వివరాలు ప్రదర్శించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు నిబంధన మేరకే వైద్యం అందించాలని, అర్హతలకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు అనుమతి పత్రాలను పునరుద్ధరించుకోవాలని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం -2010 ప్రకారం ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇరుకు గదుల్లో ఆసుపత్రులు నిర్వహించవద్దన్నారు. తనిఖీలో సిహెచ్ఓ కుసుమ విద్యాసాగర్, డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 25(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా కార్యాలయంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్య జవహర్ పాల్గొని మాట్లాడుతూ అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత నేటి యువతకు ఆదర్శ నేత ఏకాత్మత మానవతావాదం సిద్ధాంతకర్త జనసంఘ పూర్వ అధ్యక్షులు పొంచజన్య లక్నో దినపత్రిక సంపాదకులు దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతి చిట్టచివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందాలి అనే ధ్యేయంతో పనిచేసిన మహనీయులు శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని, వారి త్యాగం చాలా గొప్పదని కాబట్టి దీని దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను మనమంతా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శీలమంతుల రవీంద్ర చారి, నగరపు రమేష్, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, కార్యాలయ కార్యదర్శి సూర్యదేవర విశ్వనాథ్, జిల్లా సీనియర్ నాయకులు దొంతి రెడ్డి రవి రెడ్డి, గాదం కుమార్, మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు, నాయకులు భూక్య సుధీర్ తదితరులు పాల్గొన్నారు.




# డివిజన్‌లలో వేగవంతం గా లెగసీ వ్యర్థాల తొలగింపు చేపట్టాలి

- "ఏక్‌దిన్ ఏక్ గంట ఏక్ సాత్" ప్రోగ్రాంలో పాల్గొన్న మేయర్ కమిషనర్
- వీధులు ఊడ్చి చెత్త తొలగించిన మేయర్ కమిషనర్



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 25(జనంసాక్షి):** డివిజన్‌లలో వేగవంతం గా లెగసీ వ్యర్థాల తొలగింపు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.గురువారం (సెప్టెంబర్ 25) సందర్భం గా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బల్దియా పరిధి ములుగు రోడ్ కాకతీయ కెనాల్ కన్నె మూల గణపతి ఆలయ ప్రాంతం నిర్వహించిన "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" ప్రోగ్రాం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వీధులను ఊడ్చి చెత్తను ఎత్తడం జరిగింది.ఈ సందర్భం గా చెత్త తొలగింపు పై చేపట్టిన అవగాహన ర్యాలీ లో మేయర్ కమిషనర్ పాల్గొన్నారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ .. స్వచ్ఛతాహి సేవ అనే కార్యక్రమం 2017 నుండి కొనసాగుతుందని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ /అక్టోబర్ మాసాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని కార్యక్రమంలో భాగంగా ఒక ప్రాంతం లో ఏడు రోజుల కంటే ఎక్కువ కాలం పేరుకుపోయిన లెగసి వ్యర్థాలను గుర్తించి వాటిని తొలగించడంతోపాటు ఆ ప్రాంతాన్ని అందం గా తీర్చి దిద్దడం జరుగుతుందని వార్డులలో గార్బేజ్ వర్ణరేబుల్ పాయింట్స్(జీవిపి) లను శుభ్రం చేసుకోవడంతో పాటు మళ్ళీ ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా చూడడం స్వచ్ఛతాహి సేవా ప్రధాన ఉద్దేశం అని ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమ నిర్వహణ లో భాగం గా పారిశుధ్య, అర్బన్ మలేరియా,డి ఆర్ సి సి సిబ్బంది పాల్గొని ఆరు నెలలుగా పేరుకుపోయిన లెగసి వ్యర్థాలను గుర్తించి తొలగించడం జరిగిందని ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయడంతో పాటు అక్కడ మొక్కలు నాటడం(ప్లాంటేషన్)జరుగుతుందని కేవలం ఈ కార్యక్రమాలే కాకుండా సఫాయి మిత్రల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ క్యాంపు ఏర్పాటు తో పాటు జనసంచారం ఉండే ప్రాంతాలైన పార్కులు ఆలయాలు హాస్టల్ లలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతాలను శుభ్రంగా చేయాలని జీరో వేస్ట్ కార్యక్రమంలో భాగంగా నగరంలో ఏమైనా సభలు సమావేశాలు శుభకార్యాలు ఫంక్షన్ లు జరిగినప్పుడు సింగిల్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా చూడడంతో పాటు తడి పొడి చెత్తను వేరుగా సేకరించి తడి చెత్తతో కంపోస్ట్ ఎరువును తయారు చేయడమే కాకుండా పొడి చెత్తను రీసైక్లింగ్ కు పంపించడంతో పాటు ఆయా డివిజన్లో ఉండే ఎన్జీవోలు స్థానిక కాలనీ అసోసియేషన్లు స్వయం సహాయక మహిళా బృందాలు (ఎస్ హెచ్ జీ) అందరినీ భాగస్వాములను చేస్తూ నగర పరిశుభ్రతకు దోహదం చేయాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు.ఈ సందర్భం గా నిర్వహించిన స్వచ్ఛ ప్రతిజ్ఞ లో మేయర్ కమిషనర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, నరేందర్ శానిటరీ హెల్త్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మస్థైర్యం

- సినీ ఇండస్ట్రీలో నేను ఒంటరి పోరాటం చేశాను
- తల్లిదండ్రులు, అభిమానుల ఆశీస్సులతోనే.800 సినిమాలు చేశాను
- ప్రముఖ నటుడు సుమన్

**పాలకుర్తి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** మార్షల్ ఆర్ట్స్ తోనే ఆత్మస్థైర్యం పెంపొందించబడుతుందని ప్రముఖ సినీ నటుడు సుమన్ అభిప్రాయపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్లో ఈ నెల 22, 23, 24 తేదిలో వరంగల్ కు చెందిన ' "గురు షోటోఖాన్ కరాటే అకాడమి" ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిదిగా సుమన్ హాజరై కరాటేలో నైపుణ్యత సాధించిన వారికి సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ ఇండస్ట్రీలో తాను అడుగు పెట్టి 48 ఏండ్లు అవుతుందని తెలిపారు. జీవితంలో పలు మార్లు కిందపడి లేచానంటే నాలో మార్షల్ ఆర్ట్స్ ఆత్మస్థైర్యాన్ని పెంచిందని అన్నారు. ఇప్పటి వరకు వివిధ భాషల్లో 800 చిత్రాల్లో నటించానని. తెలుగులో 100 సినిమాల్లో హీరో రోల్ చేశానని అన్నారు. తమిళం, కన్నడం, మలయాళం, బోజీ పూరి, ఒరియా, మరాఠీ, బాలీవుడ్. హాలీవుడ్ సినిమాల్లో నటించినట్లు వివరించారు. దీనికంతటికి కారణం జన్మనిచ్చిన తల్లిదండ్రులు, లక్షలాది మంది అభిమానుల వల్లనేనని అన్నారు. కరాటే నేర్చుకోవడం వల్లనే తాను ఈ స్థాయికి చేరినట్లు వెల్లడించారు. ప్రస్తుతం విద్యార్థులకు కరాటే శిక్షణ ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు కరాటేలో శిక్షణ ఇప్పించడానికి వారిని ప్రోత్సహించాలని అన్నారు. వరంగల్ కు చెందిన కరాటే మాస్టర్ యాకూబ్ మృతి చెందడం బాధాకరం అన్నారు. ప్రస్తుత రోజుల్లో బతికున్న వ్యక్తులను ఎవరు పట్టించుకోవడంలేదని. యాకూబ్ మాస్టర్ మరణించినప్పటికి కరాటేలో శిక్షణా తీసుకుంటున్న విద్యార్థులు ఆయనను స్మరించుకోవడం ఆయనపై ఉన్న అభిమానమేనని అన్నారు.అనంతరం డబ్ల్యుఎఫ్ చీఫ్ హసన్ మాట్లాడుతూ సుమన్ లాంటి గొప్ప నటుడు ఈ కార్యక్రమానికి రావడం గర్వంగా ఉందన్నారు. గత ఏడాది గోవాలో నిర్వహించిన ఆలిండియా కరాటే పోటీల్లో ముఖ్య అతిథిగా హాజరై మూడు రోజులు తనతోనే ఉన్నాడని గుర్తు చేశారు. నేటి యువతరానికి కరాటే అవసరమన్నారు. ముఖ్యంగా బాలికలకు అత్యవసరమన్నారు. కరాటే శిక్షణ తీసుకోవడం వల్ల ఆత్మ రక్షణకు దోహదపడుతుందని అన్నారు. అనంతరం కరాటే ప్రదర్శించిన క్రీడాకారులకు సుమన్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియా గ్రాండ్ మాస్టర్ హసన్, తెలంగాణ ఆధ్యక్షుడు చంద్రశేఖర్, మాస్టర్లు అన్వర్, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- డీఎంహెచ్ఓ రవి రాథోడ్



**తొర్రూరు, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి మహిళా ఉద్యోగులు ఆడి పాడి సందడి చేశారు. మహిళలంతా వలయాకారంలో చేరి ఆడి పాడారు.ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి మానవహారంగా ఏర్పడి పాటలు పాడారు.డీసీహెచ్ ఎస్ డాక్టర్ చింత రమేష్,తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు లతో కలిసి డిఎంహెచ్వో మాట్లాడారు.పూలనే దేవుళ్లుగా కొలిచే పండగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా పండుగ నిలుస్తుందని తెలిపారు.డాక్టర్ చింతా రమేష్ ,డాక్టర్ సుగుణాకర్ రాజు లు మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమంగా బతుకమ్మలను తీర్చిన ఆరోగ్య సిబ్బందికి బహు మతులు అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి,వైద్యులు డాక్టర్ పంచగిరి గిరిప్రసాద్, డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ గడ్డం రాజు, డాక్టర్ నందనా దేవి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మిరాజ్, డాక్టర్ మానస, సిహెచ్ఓ విద్యాసాగర్, డిపిఎంఓ వనాక రెడ్డి,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా పండిత్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు

నిర్మల్ బ్యూరో,సెప్టెంబర్ 25(జనం సాక్షి) : పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పండిట్ దీన్ దయాళ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రావుల రామ్ నాథ్, మెడిసమ్మరాజు, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి సాదం అరవింద్, పూదరి రంజిత్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ టీచర్‌కు ఎమ్మెల్యే పరామర్శ



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 (జనం సాక్షి) : రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన ఉపాధ్యాయులు మొహమ్మద్ అశ్రాఫ్ ను ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు పరామర్శించారు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న అశ్రాఫ్ ఇంటికి వెళ్లి ప్రమాదానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి సమయంలో కాగజ్ నగర్ మండలంలోని పెద్దవాగు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయులు అష్రాఫ్ తమ్ముడు అజీమ్ మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులకు ఎమ్మెల్యే హరీష్ బాబు సానుభూతి తెలిపారు.

# మద్యం దుకాణాల రిజర్వేషన్ డ్రా ద్వారా కేటాయింపు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి , సెప్టెంబర్ 25 (జనంసాక్షి) : జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్.సి., ఎస్.టి., గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ– మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపల్ ప్రాంతంలోని 6 మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన కాకుండా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి. లకు 11, 22, 26, 36, 42, 45, 61, 64, 65, 67 నంబర్లు గల దుకాణాలు, గౌడ కులస్తులకు 9, 13, 29, 31, 37, 59 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యూరియా కోసం కష్టపడుతున్న రైతులు



దస్తూరాబాద్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి): మండల కేంద్రంలోని పిఏసిఎస్ సొసైటీ కేంద్రంలో యూరియా అందుబాటులో ఉంచడంతో గురువారం రైతులు అధిక సంఖ్యలో వచ్చి యూరియా బస్తాలు కొనుగోలు చేయుటకు బారులు తీరారు. చాలా రోజుల తరువాత ఈ బస్తాలు అందుబాటులో ఉండడం చేత ఒకేసారి రైతులు కేంద్రం వద్ద యూరియా కొరకు పడిగాపులు కాసారు. సిబ్బంది తక్కువగా ఉండడం, రైతులు తక్కువ సమయంలో ఎక్కువమంది రావటం వల్ల ఇబ్బందులు పడ్డామని రైతులు వాపోయారు. యూరియా కొరకు రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్ లు, ఆటో లు, ద్విచక్ర వాహనాలు తీసుకుని రావటం, వాటిని నిలిపి ఉంచే స్థలం లేక కొంత ఇబ్బంది కలిగిందని రైతులు వాపోయారు. కేంద్రం దగ్గరలో స్థలం ఉండే విధంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వీటి వల్ల ఎవరికి ఇబ్బంది కలుగకూడదని రైతులు తెలిపారు. యూరియా అందుబాటులో లేక ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఎదురుకున్నదని రైతులు వాపోతున్నారు. ఉదయం నుండి వేచి చూసిన కొందరు రైతులకు యూరియా అందకపోవడంతో నిరాశతో వెనక్కి వెళ్లిపోయారు.

## డాక్టర్ వివేక్ స్వంత నిధులతో జూనియర్ కళాశాల దారికి మరమ్మతులు



గూడూరు,సెప్టెంబర్ 25 (జనంసాక్షి): బురదలో నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులను చూసి చలించి పోయిన డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ తన స్వంత ఖర్చులతో రహదారికి మరమ్మత్తులు చేయిస్తున్నారని డిఎస్ ఎఫ్ఐ మండల ఇంచార్జి బానోత్ దేవేందర్ అన్నారు.ఇటీవల గూడూరు జూనియర్ కళాశాలను సందర్శించిన డాక్టర్ వివేక్ విద్యార్థులు కాలేజీకి బూరదలో వెళ్ళ అవస్థలు పడుతున్నారని చలించిపోయి,ఆలా వచ్చి ఇలా వెళ్ళిన వెంటనే స్పందించిన వివేక్ తన స్వంత ఖర్చులతో రహదారికి మరమ్మత్తులు చేయాలని డిఎస్ఎఫ్ఐ నాయకులకు కోరగా,గూడూరు మండల ఇంచార్జి బానోత్ దేవేందర్ నాయక్ కళాశాలను సందర్శించారు. అడగగానే రహదారి మరమ్మత్తులు చేయించిన డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కి విద్యార్థి లోకమంతా జేజేలు పలికారు.అదేవిధంగా జూనియర్ కళాశాలకు వసతిగృహం సైతం ఏర్పాటు చేసే విధంగా డిఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ మండల నాయకులు వీరేష్,కార్ర నవీన్, హరి, జగన్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# పది రోజులైనా చర్యలేవీ?



దీంతో అధికారులపై ప్రజల్లో అనుమానాలు మరింతగా పెరిగాయి. ఈ ఘటన వెలుగులోకి వచ్చి పది రోజులు గడిచినా జిల్లా విద్యాశాఖ రెవిన్యూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. కేజీబీవీ వంటి పాఠశాలల్లో విద్యార్థుల కోసం కేటాయించిన బియ్యం ఇలా అక్రమ రవాణా కావడం ఆపై అధికారుల నిర్లక్ష్యం ఆందోళనకరమని ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు వ్యాఖ్యానిస్తున్నారు.

## కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామిరెడ్డి, డిప్యూటీ సీఈఓ , జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలు పరిష్కరించడంలో విఫలం

నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే 11% సుంకాన్ని విధించాలని విదేశీ పత్తి దేశంలోకి తక్కువ ధరకు దిగుమతి ఆపు చేయాలని భారత పత్తి రైతులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఇప్పటికే మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పత్తి రైతు పత్తి దిగుబడి రాక పెట్టుబడులు పెరిగిపోయి, మధ్య దళారి వ్యవస్థ మూలంగా సిసిఐ పత్తి కొనుగోలు గిట్టుబాటు ధర రైతులకు అందక ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. యాసంగి వరి కొనుగోలు 500 బోనస్ ఇప్పటికీ రైతు ఖాతాలు జమ కాలేదని అన్నారు. బోనస్ డబ్బులు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుచూపు లేకుండా ఎరువులు ముఖ్యంగా యూరియా పంటలకు సరిపడా సప్లై చేయలేకపోయారని దిగుబడిపై తీవ్ర ప్రభావం పడి ప్రస్తుత సీజన్లో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని వెంటనే తగినంత యూరియా గ్రామాల్లో అన్ని పాటిలైజర్ షాపులకు ప్రభుత్వ సహకార సంఘాలకు అందుబాటులో ఉంచి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

రాష్ట్రంలో కవులు రైతులు గుర్తింపు కార్డులు తక్షణమే అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు హామీలో భాగంగా కౌలు రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినారు. కానీ ఈరోజు వరకు కౌలు రైతుల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని వారికి రావలసిన బెనిఫిట్స్ అందటం లేదని ఇందు మూలంగా కౌలు రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్ని బెనిఫిట్స్ అందే విధంగా చూడాలని అన్నారు. యాసంగి సీజన్లో వరి ధాన్యం బోనస్ డబ్బులు వెంటనే 500 రైతు ఖాతాలో వెయ్యాలని రాష్ట్ర రైతాంగానికి యూరియా సరిపడా సప్లై చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. విదేశీ పత్తి దిగుమతి సుంకం విధించాలి భారత పత్తి రైతులను కాపాడాలని, పత్తి రైతులకు మద్దతు ధర 8110 అందే విధంగా వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. స్లాట్ బుకింగ్ పత్తి రైతులకు బుకింగ్ చేయకపోయినా పత్తికరీ దుచేయాలి తెలిపారు. కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా గుర్తింపు కార్డులు ఇచ్చి వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య, సభ్యులు రాస రాజన్న, ముఖముల మల్లయ్య, వద్దూరి వెంకన్న, వేముల శ్రీనాథ్, కామ రవి, ఉప్పునూతుల సంజీవయ్య, శచెవుల సమ్మయ్య, జంగిల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మకు హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి

గూడూరు,సెప్టెంబర్25(జనంసాక్షి ): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గూడూరు మండలం మాట్టేవాడ గ్రామానికి చెందిన గూడూరు మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు తల్లి రేగా రత్నమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి. వారి వెంట జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి,,గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టె వెంకన్న,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్



ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి,చంటి స్వామి, రాసమల్ల యాకయ్య,జిల్లా సహాయ కార్యదర్శి అర్రెం వీరస్వామి,ఎలమందల శ్రీనివాస్ మట్టేవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు వాసం వీరస్వామి, హనుమాన్ తండా మాజీ ఉపసర్పంచ్ అజ్మీర రమేష్ రమేష్ నాయక్,సూర గంగయ్య,డాక్టర్ ఓర్సు రాజేందర్,టౌన్ కార్యదర్శి సుర శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

### ప్రథమ వర్ధంతికి హాజరైన కొమ్మాలు నాయక్...

గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చెంద్రుగూడెం గ్రామానికి చెందిన బందెల యమునా ప్రథమ వర్ధంతికి హాజరై,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. అయన వెంట గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, ఎలమందల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఓర్సు రాజేందర్,టౌన్ కార్యదర్శి సూర శ్రీను,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లేపు నాగరాజు,ఎండీ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# మండలంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

## పాల్గొన్న మంత్రి పొన్నం



**భీమదేవరపల్లి సెప్టెంబర్:25(జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండల కేంద్రంలో మార్పాటి సుధా అశోక్ రెడ్డి, మార్పాటి జలంధర్ రెడ్డి కుటుంబానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు గురువారం పండగ వాతావరణంలో గృహప్రవేశం కుటుంబ సభ్యులు బంధువులు స్థానికుల సమక్షంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు.అనంతరం లబ్ధిదారు దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం మండలంలోని ముల్కనూర్ రైతు వేదిక మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 69 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భీమదేవరపల్లి మండలానికి చెందిన 69 మంది కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అప్లై చేసిన 24 గంటల్లోనే ప్రతిపాదనలు పంపించి శాంక్షన్ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు, మిగతా అర్హులందరికీ ఫేజ్-2లో మరో 3,500 ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్ సిలిండర్ కొత్త రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో జాతీయ రహదారి పై సెంట్రల్ లైటింగ్‌ను ప్రార్థించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, పాటు ఇతర స్థానిక తహశీల్దారు రాజేష్, ఎంపీడీవో వీరేశం, నయాబ్ తహశీల్దారు సూర్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్,రాజు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వర్షం దాటికి కూలిన ఇంటి గోడలు



**మంగపేట సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షానికి ఇంటి మట్టి గోడలు కూలిన ఘటన గురువారం మండలంలోని పూరేడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా గత రెండు రోజుల నుండి మండలంలో ఎడతెరిపలేని వర్షానికి పలు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ వర్షాలకు మండలంలోని పూరేడిపల్లి గ్రామానికి చెందిన హైదర్ హుస్సేన్ అనే వ్యక్తి ఇంటి గోడలు కూలిపోయాయి. గోడలు కూలే సమయంలో కూలుతున్న తీరును గమనించి వెంటనే బయటికి వెళ్లడంతో ప్రాణాపాయస్థితి తప్పిందని వారన్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు వెంటనే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తాత్కాలిక నివాసము ఉండడానికి గ్రామంలోని పాఠశాలకు కుటుంబ సభ్యులను తరలించారు.

# ఐటీడీఏ డిడిని సన్మానించిన ఉపాధ్యాయ సంఘం నాయకులు



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** ఐటిడిఏ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా విధుల్లో చేరిన దబ్బకట్ల జనార్ధన్ ను గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యం లో గురువారం మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోడెం కృష్ణ ప్రసాద్, నల్లబోయిన కోటయ్య, బానోతు శ్రీనివాస్, నల్లబోయిన సమ్మయ్య, రామారావు, కేశవరావు, కొట్టే రవి తదితరులు పాల్గొన్నారు.

# పసిపాపను విక్రయించిన కేసులో నలుగురి అరెస్ట్

## పసిపాపను చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగింత

### జనం సాక్షి కథనానికి స్పందన

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** పసిపాపను విక్రయించిన కేసులో నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు నెక్కొండ సీఐ శ్రీనివాస్ గురువారం తెలిపారు. జనం సాక్షి దినపత్రికలో టేకులకుంట తండాలో పసిపాప మాయం...రూ.50 వేలకు విక్రయించినట్లు ప్రచారం...! అని ఈనెల 22వ తేదీన కథనం ప్రచురితమైనది తెలిసిందే. ఇదే తండాకు చెందిన వాంకుడోతు యాకూబ్ భార్య మౌనికకు జూలై 17వ తేదీన నర్సంపేట ఏరియా ఆసుపత్రిలో ఆడపిల్ల జన్మించింది. ఈనెల 18వ తేదీ నుండి పాప ఇంటి వద్ద కనిపించకపోవడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఈనెల 21వ తేదీన ఫిర్యాదు చేసింది. వెంటనే చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. కరీంనగర్ కు చెందిన తాడూరి రవి కల్పన పిల్లలు లేని దంపతులకు తమ మూడవ సంతానముగా పుట్టిన పసిపాపను వాంకుడోత్ యాకూబ్ మౌనిక దంపతులు రూ. 50 వేలకు విక్రయించారు. వెంటనే పసిపాపను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారికి అప్పగించి పసిపాపను అమ్మకం చేపట్టిన యాకూబ్ మౌనిక దంపతులు, పాపను కొనుగోలు చేసిన రవి కల్పన దంపతులు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం




**చిట్యాల సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** మైనార్టీ వర్గాల ప్రజలకు తెలంగాణ మైనార్టీ శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో అమలు చేసిన పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం 2023 డిసెంబర్ 6న ఏర్పడి 21 నెలలుగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నదని తెలిపారు. ఈనెల 19న తెలంగాణ మైనార్టీ శాఖ మాత్యులు అడ్లురి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మైనార్టీ వర్గాల ప్రజలకు రెండు పథకాలను ప్రవేశపెట్టారు .ఇందిరామ్మ మైనార్టీ మహిళా యువజన పథకం కింద మైనార్టీ వర్గాలైన సామాజికంగా వెనుకబడిన పకీర్ నూర్ భాషా దూదేకుల భర్త లేనటువంటి వితంతు మహిళలకు ఒంటరి మహిళలకు 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే రేవంతన్నకా సహారా మీ స్కీ నో కే లియే పథకం కింద 21 నుండి 55 సంవత్సరాలు గల మైనార్టీ యువతి యువకులకు ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నారు. అక్టోబర్ ఆరవ తేదీన మీసేవ కేంద్రాల్లోని ఆన్లైన్ అప్లై చేసుకోగలరని ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ సభ్యులు రాజ్ మహమ్మద్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ గడ్డం కొమురయ్య, మైనార్టీ నాయకులు రంజాన్ ఆలీ, రషీద్, అంకుష్, సాదిక్ ,తాయూబ్, అబ్దుల్, రెహమాన్, మహబూబ్ అలీ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారం గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక





**ఏటూరు నాగారం సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :** ఏటూరునాగారం గౌడ సంఘము ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి ఆవరణంలో గౌడ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన గౌడ సంఘం అధ్యక్షునిగా సప్పిడి రాముడు గౌడ్, ఎన్నికయ్యాడు ఉపాధ్యక్షుడిగా మెరుగు రఘు గౌడ్, కోశాధికారిగా గడ్డం సంతోష్ గౌడ్, మెరుగు వెంకటేశ్వర్లు గౌడ్, ఎన్నికయ్యారు, కమిటీ సభ్యులుగా ముంజ రాజేందర్ గౌడ్, గడ్డం సంతోష్ గౌడ్, గడ్డం కొండల్ గౌడ్, బురా సునీల్ గౌడ్, గౌరవ సలహాదారులుగా గడ్డం రాజమౌళి గౌడ్, బూర రాజయ్య గౌడ్, సప్పిడి రామ్ నరసయ్య గౌడ్, తాళ్లపల్లి,వెంకటస్వామి గౌడ్, అనంతరం నూతన అధ్యక్షుడు సప్పిడి రాముడు గౌడ్, మాట్లాడుతూ తనని నూతన అధ్యక్షుడు గా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గౌడ సంఘం కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ సంఘం అభివృద్ధికి ఏళ్ల వేళల కృషి చేస్తానన్నారు.అనంతరం మాజీ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి నరేందర్, ఉపాధ్యక్షుడు గడ్డం మహేష్, లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ గౌడ సంఘ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు సభ్యులు ,తాళ్లపెల్లి మోహన్ గౌడ్, బోనగని సదానందం గౌడ్,గడ్డం సతీష్ గౌడ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు .

# జోరు వాన.. పొంగిపొర్లుతున్న వాగులు

**మహా ముత్తారం సెప్టెంబర్ 25 (జనం సాక్షి)** రాత్రి పగలు జోరు వానతో మహా ముత్తారం మండల వ్యాప్తంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గురువారం కురిసిన వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లలతో గ్రామాల ప్రజలు బయటికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఉన్నారు. మండలంలో మారుమూల ప్రాంతంలో సింగంపల్లి గ్రామ సమీపంలో ఉన్న వాగు ఉప్పొంగి ప్రవహించడంతో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒకరోజు వర్షం కురిస్తే గ్రామంలోకి నీరు వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు తెలుపుతున్నారు.

# ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి లో మరో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో డయాలసిస్ కేంద్రాలు మూడు సేవల్లో ఉన్నప్పటికి ప్రజలకు సరిపోవడం లేదని మరొక డయాసిస్ సెంటర్ మంజూరు చేయాలని, మరియు నూగురు వెంకటాపురం, వాజేడు మండలానికి కలిపి ఒక డయాలసిస్ సెంటర్ మంజూరు చేయాలని ములుగు జిల్లా కేంద్రంలోని మంజూరు అయినటువంటి డయాలసిస్ సెంటర్ ని ఉపయోగంలోకి తీసుకువచ్చి వెంటనే ప్రజలకు సేవలు అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ కి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద నాయక్, పిఏసిఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్, కాకులమర్రి ప్రదీప్ రావు, మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్

## మల్లారం వాసిని ఆదుకున్న ముక్తి ఆశ్రమం పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మల్హర్, సెప్టెంబర్ 25(జనం సాక్షి) :** అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటు ఉండడం నేటి సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయి. పేదోడి ఆఖరి



మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మల్హర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన గౌరవెల్లి రాజు ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో గౌరవెల్లి రాజు మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. గురువారం రాజు పార్థీవ దేహాన్ని కి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# గిరిజన విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు

## సన్మానించిన భద్రాచలం ఎమ్మెల్యే



**వాజేడు,సెప్టెంబర్25(జనం సాక్షి) :** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి చెందిన తల్లడి నవ్య జ్ఞాపిక అనే గిరిజన విద్యార్థినికి ఉచిత ఎంబీబీఎస్ సీటు లభించడంతో వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరమణ కలవడం జరిగింది. ఉచిత ఎంబీబీఎస్ సీటు పొందిన గిరిజన విద్యార్థినిని ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు. ఉచిత సీటు లభించినప్పటికీ ఎంబిబిఎస్ పూర్తి చేయడానికి 16 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని. తెలపడంతో మంత్రి కొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ నుండి సహాయం పొందే విధంగా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడ మండలం మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# స్థానికుడైన మేడిశెట్టి శ్రావణ్ కుమార్‌ను తక్షణమే బదిలీ చేయాలి



**పర్వతగిరి సెప్టెంబర్ 25 జనంసాక్షి :** పర్వతగిరి మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన మేడిశెట్టి శ్రావణ్ కుమార్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల ప్లానింగ్ స్టార్టటిక్ ఆఫీసర్ (ఎంపీ ఎస్ఓ) పనిచేస్తూ తన అధికారాన్ని ఉపయోగిస్తూ తన గ్రామానికి చెందిన ఎస్టీ వర్గానికి చెందిన పలువురిని మండల కేంద్రంలోని పురగిరి క్షత్రియ పెరిక సంఘానికి చెందిన స్థలాన్ని ఆక్రమించుకోవడానికి గురువారం దాదాపు 100 మందికి పైగా తన అనుచరులను కొడవళ్లతో పంపించి భయభ్రాంతులకు గురి చేశారని, దాడి చేయడానికి వచ్చిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని అధికార దుర్యోగానికి పాల్పడిన స్థానికుడైన మేడిశెట్టి శ్రావణ్ కుమార్ ను తక్షణమే పర్వతగిరి మండలం నుండి బదిలీ చేయాలని రోలకల్ చెరువు ముందు తండ గ్రామవాసి లూనావత్ మంజ నాయక్ జెసిపి పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు చేసిన వారిలో సంఘం అధ్యక్షులు నరెడ్ల సమ్మయ్య ఉపాధ్యక్షులు సాంబయ్య వారితోపాటు చంద్రయ్య, రాజు,మధు, సూరయ్య, చేరాలు వెంకటేశ్వర్లు, తదితర సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ఎస్పీతో కలిసి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లోని కలెక్టర్ ఎస్పీ



క్యాజువాలిటీ ఏఎంసీ ఐసీయూ గైనకాలజీ జనరల్ మెడికల్ వార్డులు తిరుగి ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు వివరాలు ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని పరిసరాలు వార్డులను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు చికెన్ గున్యా మలేరియా టైఫాయిడ్ విష జ్వరాలు వైద్య సమస్యలతో బాధపడుతూ వైద్యం కోసం వచ్చే వారికి వెంట వెంటనే పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారిని అడ్మిట్ చేసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రధాన ఆసుపత్రి వద్ద నిత్యం అవుట్ పోస్ట్ సిబ్బంది ఉండాలని ప్రజలకు వైద్యులకు రక్షణగా పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని వారు సూచించారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి సిబ్బందికి హాస్పిటల్ వద్ద తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ తగు సూచనలు చేశారు. హాస్పిటల్లో పేషెంట్ల సహాయకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. హాస్పిటల్లో తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ ఎస్పీలకు ఇంచార్జి సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్ వివిధ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్ వార్డుల వైద్యులు సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సోమేశ్వర ఆలయంలో సినీ నటుడు సుమన్ ప్రత్యేక పూజలు



**పాలకుర్తి. సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రముఖ సినీ నటడు సుమన్ గురువారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్ కి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తకొండలో వీరభద్ర స్వామి దర్శించుకున్న కలెక్టర్,జాయింట్ కలెక్టర్

**భీమదేవరపల్లి సెప్టెంబర్:25(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవారి ఆలయంలో గురువారం ప్రదోషకాల సమయంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్



హైమావతి,జాయింట్ కలెక్టర్ గర్మే అగర్వాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామికి గుమ్మడికాయ మొక్కు చెల్లించి, అభిషేకంలో పాల్గొన్నారు. భద్రకాళి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష కుంకుమార్చన కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాల వితరణ ఘనంగా నిర్వహించారు.ఆలయ అధికారుల తరఫున కలెక్టర్,జాయింట్ కలెక్టర్ లను శేష వస్త్రాలతో సన్మానం చేసి, వేదపండితులు వేదాశీర్వాదములు అందించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి పి.కిషన్ రావు, ఉప ప్రధానార్చక కంచనపల్లి రాజయ్య, ప్రధాన అర్చక మొగిలిపాలెం రాంబాబు, అర్చకులు నందనం సందీప్, నందనం శ్రవణ్, పాచక గురు ప్రసాద్, సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ కొండూరు రవీందర్, రికార్డ్ అసిస్టెంట్ మాడిశెట్టి శ్రీధర్ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీమతి శ్రీ అనూష, అటెండర్ ఎర్రోజు రాజు తోటమాలి బోనగిరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్య ఆర్జేడీగా గోపాల్ నియామకం

## డీఐఈఓ కార్యాలయ సిబ్బందిచే ఆర్జేడీ కి సన్మానం

**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :** ఇంటర్మీడియట్ నూతన ఇంఛార్జ్ ఆర్జేడీగా నియమితులైన అజ్మీరా గోపాల్ ని వరంగల్ డీఐఈఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య



ఆదేశానుసారం ఇప్పటి వరకు ఇంటర్ విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ ( ఆర్జేడీ) గా కొనసాగిన జయప్రదా బాయి ని పూర్తి స్థాయి బోర్డు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ గా నియమిస్తూ, ప్రస్తుతం హన్మకొండ డీఐఈఓ గా పని చేస్తున్న అజ్మీరా గోపాల్ ని ఆర్జేడీగా నియమించారు. వరంగల్ జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీధర్ సుమన్ తో పాటు కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, సందీప్, కొలంబో తదితరులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో అభినందలు తెలిపారు. నూతన ఆర్జేడీగా బాధ్యతలు త్వరలో నే చేపట్టి పలు సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు.

# తరాలు మారుతున్నా కట్టుబాట్లు మారలే

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మహా ముత్తారం సెప్టెంబర్ 25 (జనం సాక్షి)** పాశ్చాత్య నాగరికతకు అలవాటు పడుతున్నా ఇంకా లంబాడీలు తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటున్నారని, బోగ్ బండారో లంబాడీల సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గురువారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో లంబాడీలు అత్యంత వైభవంగా నిర్వహించిన బోగ్ బండారో వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు లంబాడీ తండా పెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లంబాడీలు కట్టుబాట్లు ఎంతో గొప్పవని నేటికి వాటిని పాటిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా లంబాడీల ఆరాధ్యదైవమైన శ్రీ బాలాజీ శ్రీశ్రీ హేమాసాత్ మహారాజ్ జగదాంబ దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం తొమ్మిది కట్టెల పొయ్యలపై వండిన రకరకాల వంటలను నైవేద్యంగా సమర్పించారు.

# ఉప్పరపల్లి, కోనాపురం గ్రామాలను సందర్శించిన సెంట్రల్ టీం సభ్యులు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి, కోనాపురం గ్రామాలను ఢిల్లీ నుండి నేషనల్ రూరల్ లవ్లీ ఫుడ్ మిషన్



సెంట్రల్ టీం సభ్యులు సందర్శించారు. స్టడీ టూర్ లో భాగంగా గ్రామాలలోని కిశోర బాలికల సంఘాలు వాటి ఉద్దేశాల గురించి శివంగి కర్మాకర్, తసి చోఏధన్ లు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల పని తీరు గురించి తెలుసుకున్నారు. అలాగే బతుకమ్మ పాటలతో కొద్దిసేపు మహిళలతో అలరించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం తిలక్, సిసిలు బాబు, మాణిక్యం, కట్టయ్య, సుజాత, మంజుల, వివో ఏలు శ్యామ్, శరత్ బాబు, మంజుల, రమేష్, హైమ, విపిఓ విజేందర్, స్నేహ సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలకు సరిపడ నిధులు కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వం

**● మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** గ్రామాలలో బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లకు గ్రామపంచాయతీ నిధులు లేక మానసిక క్షోభకు గురి అవుతున్న పంచాయతీ కార్యదర్శులు,అధికారులు. అని మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన రెడ్డి. గురువారం అన్నారు ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో పాల్గొనాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,మాజీ ప్రజాప్రతినిధులకు ఆయన కోరారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలబడి ఆడపడుచులకు ఆత్మ ప్రతీకగా ప్రపంచ ప్రఖ్యాతి పొందిన బతుకమ్మ పండగ నేడు గ్రామాలలో కలతప్పింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలకు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు చందాల ద్వారా గ్రామ పెద్దల ద్వారా నిధులు సేకరించి బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేసుకునే దుస్థితి నేడు తెలంగాణలో కనబడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన వలన గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అప్పులు తెచ్చి గ్రామాలలో పరిశుద్ధ పనులు చేస్తున్నారని, డీజిల్ కు డబ్బులు లేక ట్రాక్టర్లను నడపడం లేదు బ్లీచింగ్ పౌడర్ ,ఫాగింగ్ వీధిలైట్ల మరమ్మత్తులను పట్టించుకునే వారే లేరని తెలిపారు. గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయలేమని ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ఆదనంగా పండగ కోసం సరిపడా నిధులు కేటాయించలేదన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రపంచానికి బతుకమ్మ ప్రాముఖ్యతను చాటి చెప్పే విధంగా నిర్వహించారని, రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాక గ్రామపంచాయతీలలో పాలక మండలి లేక బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లు సరిగా జరగడం లేదు పేర్కొన్నారు. గ్రామాలలో పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేకపోవడంతో పారిశుధ్యం లోపించి గ్రామాలు కలతప్పినవన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మాజీ ప్రజా ప్రతినిధులు జెడ్పిటిసిలు సర్పంచ్లు ఎంపిటీసీలు వార్డు మెంబర్లు మరియు పార్టీ నాయకత్వం గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు చేయాలని తమ ఆర్థిక స్తోమతను బట్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఆడపడుచుల ఆశీర్వాదం పొందాలని తెలిపారు.

## గ్రామ వీడిసి సభ్యుల నుండి పంచాయతీ డబ్బులు ఇప్పించండి



**కడెం, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** కడెం మండలంలోని లింగాపూర్ గ్రామపంచాయతీ వీడీసీ సభ్యుల నుండి పంచాయతీ డిపాజిట్ డబ్బులు ఇప్పించాలని ఆ గ్రామానికి చెందిన కొమ్ముల రవీందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆస్తి విషయంలో కోర్టు కేసు పెండింగ్ లో ఉండగా గ్రామ వీడిసి సభ్యులు బలవంతంగా పంచాయితీ పెట్టి ఐదు వేల రూపాయలను డిపాజిట్ చేయించారన్నారు. తనకు న్యాయం చేయకపోవడంతో తన ఐదు వేల రూపాయలను తిరిగి ఇవ్వమని వీడిసి అధ్యక్షుని కోరగా అందుకు నిరాకరిస్తూ తనను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా వీడీసీ సభ్యులు తన డబ్బులను తిరిగి చెల్లించాలని లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

## ఘనంగా గజ్జె పూజ మహోత్సవం



**నస్పూర్ (జనంసాక్షి):** నాగార్జున కాలనీలోని శివాలయంలో శ్రీ శార్వాణి కూచిపూడి నృత్యాలయం ఆధ్వర్యంలో సంవత్సరం పాటు కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకున్న 22 మంది విద్యర్థినులకు మొదటి సారి కాలికి గజ్జె కట్టి సంప్రదాయ పద్ధతిలో గురువు భార్గవి ప్రేమ్ చేతుల మీదుగా గజ్జె పూజ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ శార్వాణి నృత్యాలయ ఎండీ ప్రేమ్ చందర్ మాట్లాడుతూ నృత్యాలయం తరపున చేసిన మూడవ గజ్జె పూజ ఇది బిఅని,గతంలో గజ్జె పూజ చేసుకొన్న తమ విద్యార్థుల ఇపుడు అనేక వేదికల పైన అద్భుత ప్రదర్శనలు ఇస్తున్నారని,ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కళ ఉత్సవ్ లో తమ విద్యార్థి రక్షిత ప్రథమ బహుమతి సాధించి మంచిర్యాల జిల్లా తరపున త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగి పోటీకి ఎంపిక అయిందని అన్నారు.నృత్యాలయ గురువు అయిన భార్గవి 800 నృత్య ప్రదర్శనలు ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులు సాధించి లండన్ పార్లమెంట్లో సన్మానం కూడా అందుకున్నారని, అంతరించి పోతున మన సంప్రదాయ ప్రాచీన కళ అయిన కూచిపూడి నృత్యాన్ని ప్రోసహించి ఈ ప్రాంతంలోని వారికి కూచిపూడి నృత్యం నేర్పించి వారిచే జాతీయ స్థాయిలో ప్రదర్శనలో ఇప్పించడమే వారి ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్జె పూజ పిల్లలతో పాటు నృత్యాలయ సీనియర్ విద్యార్థులు,తల్లితండ్రులు కూడా పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**గూడూరు,సెప్టెంబర్25(జనంసాక్షి):** భార్య భర్తల మధ్య తగాదాలతో ఈనెల 15న,మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని కోబాల్ తండాకు చెందిన గుగులోతు మంగీలాల్ తండ్రి జగన్ 35 సంవత్సరాలు అను వ్యక్తి వారి భార్యాభర్తల మధ్య చిన్న గొడవ అయి తన భార్య తన పుట్టిలైన లైన్ తండాకు వెళ్లగా తాను 17వ తారీఖు ఉదయం 9గంటలకు వెళ్లి,తన భార్యని ఇంటికి రమ్మని అడగగా దానికి తాను పెద్ద మనుషుల మధ్య పంచాయతీ చేసిన తర్వాతనే వస్తానని చెప్పగా,దీంతో సదరు మంగీలాల్ మనస్థాపం చెంది మర్రిమిట్ట దగ్గరలో పురుగుల మందు తాగగా,వెంటనే మంగీలాల్ తమ్ముడు తల్లి కలిసి ప్రభుత్వ ఆసుపత్రి, ఎంజీఎం లో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు.ఇట్టి మృతిపై మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరిధర్ రెడ్డి తెలిపారు.



## బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** పరకాల పట్టణ కేంద్రంలోని దామెర చెరువు వద్ద జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అవసరమైన అన్ని సౌకర్యాలను సమయానికి అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఉత్సవం కావున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

# పేదల కోసమే జిఎస్టి తగ్గింపు



**పాలకుర్తి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం గతంలో పెంచిన జీఎస్టీ పేదల బాగు కోసమే తగ్గించిందని. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సోమేశ్వర పంక్షన్ హాలులో జరిగిన ఆ పార్టీ సమావేశానికి ముఖ్య అతిధిగా నవీన్ రెడ్డి హాజరై మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిం దని అన్నారు. రైతులు, విద్యార్థులు, మధ్య తరగతి కుటుంబాలకు తగ్గించిన జీఎస్టీ ఎంతో దోహదపడుతుందన్నారు. బీజేపీ శ్రేణులు జీఎస్టీ స్లాబ్ ను తగ్గించిన విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆధ్యక్షుడు మారం రవికుమార్. జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్. నాయకులు పెనుగొండ సోమేశ్వర్, వడ్లకొండ శ్రీనివాస్, మంజాల శ్రీనివాస్, ఉపేందర్, రాజేష్, బాస్కర్, నర్సింహ, అమరేందర్, సందీప్, శ్రీనాధచ నవీన్, గణేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు



**చిట్యాల సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోనే మధుర లోని జీవితం నాగ్ల చంద్ర బాన్ గ్రామంలో 1916 సెప్టెంబర్ 25న జన్మించారు.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రవేశపెట్టిన అంత్యోదయ సిద్ధాంతం అంటే చివరి మనిషి ముందుకు రావడమని తెలిపారు.పేదలు, బలహీన వర్గాలు, గ్రామీణ ప్రజలు, కూలీలు, రైతుల్లాంటి ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించడం ఆయన కళ అని, నేటి రాజకీయాలకు ఆయన చూపిన దార్శనిక ఆలోచన స్ఫూర్తి అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉపాధ్యాయ్ స్ఫూర్తితోనే వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రతిపాదించారని, పేదల కోసం ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, జనధన్, పీఎం%-%ఆవాస్, పీఎం%-%కిసాన్, డిజిటల్ ఇండియా వంటి అనేక పథకాలు అంత్యోదయ ఆలోచనకు ఆచరణ రూపాలన్నారు. ఉపాధ్యాయ్ ఏకాత్మ మానవవాదం మన దేశానికి ప్రత్యేకమైన ఆర్థిక%-%సామాజిక మార్గదర్శక తత్వమని, ఇది కేవలం సిద్ధాంతం కాదు, సమాజానికి సమగ్ర అభివృద్ధి అందించే ఆచరణాత్మక మంత్రమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే మన దేశం నిజమైన అర్థంలో సమగ్ర, సమానతా సమాజంగా రూపుదిద్దుకుంటుందన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి మనకు ఒక స్మరణ దినం మాత్రమే కాక, ప్రేరణా దినమని, ఆయన ఆలోచనలను ప్రతి కార్యకర్త, ప్రతి ప్రజా ప్రతినిధి జీవితంలో ఆచరణలో పెట్టడం ద్వారానే దేశం ముందుకు సాగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు మైదం శ్రీకాంత్, చెక్క నరసయ్య, నీలి సుధాకర్ రెడ్డి, గుర్రపు రవి, ఏలేటి శ్రీనివాసరెడ్డి, బండారి భద్రయ్య, అనుప మహేష్, కేంసారపు ప్రభాకర్ ,మాదారపు రాజు, గోపగాని రాజు,బుర్రి తిరుపతి, బోయిని అజయ్,కథం రాజు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం తగదు

**(ఐటీడీఏ) డిప్యూటీ డిఎంహెచ్వో కోరం క్రాంతి కుమార్**



**మంగపేట సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** ప్రజలు కంటి సంబంధిత వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని ఏటూరు నాగారం ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్ఓ కోరం క్రాంతి కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ స్వప్నిత, అఖిల, పల్లె దావకాన వైద్యాధికారులు డాక్టర్ చందా మనోజ్ కుమార్, గోపగాని తరుణ్ గౌడ్ ల ఆధ్వర్యంలో స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా కంటి సంబంధిత ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రం ఆప్తమాలజిస్ట్ నిపుణురాలు డాక్టర్ స్రవంతి హాజరై సుమారు 220 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో దీర్ఘకాలంగా కంటి సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారికి శస్త్రచికిత్స అవసరమని సూచించారు. ఈ వైద్య శిబిరాన్ని ఏటూరు నాగారం ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్వో కోరం క్రాంతి కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.